550) కేదారగౌళ

ప॥ ఎటువంటి రాజీకమే చెలియ నేడు । కట కటా యెందైన కంటిరా మీరు ॥

చ॥ గోరంట సీమ పెనుకూటంబు మూకచే । భారంబు దుగముల పట్టుపడెను ।

**************************************************************************************



**************************************************************************************

సారె సారెకు మధ్య దేశంబు బయలాయె । చేరి మయరాపురము చూరలటు బోయెను ॥

చ॥ కదసి యట్టిట్టాయె కాశ్మీరమండలము । నెరిచిక్కు బడెను కుంతలా రాజ్యము ।
వరుస చీకాకాయె నెరి కుంభ కోణము । రుతువు గాయల గోల కొండ లోనాయెను ॥

చ॥ వింత పూర్వుల పూర్వులిడ దండు విడచిన । కొండ తామర కొలన కొలుపాయె- ।
నంత శ్రీవేంకటేశు డలమేలు మంగ జేరి । సంతతము కళ్యాణ సామ్రాజ్యమేలెను ॥